## సమష్టి నిర్ణయాలతో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

రాయపోల్, ఏప్రిల్ 29: కార్యకర్తలు సమష్టి నిర్ణయాలతో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన రాయపోల్‌లో మాట్లాడుతూ కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే రాష్ట్రాన్ని దేశంలో నెంబర్‌వన్‌గా నిలిపిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సాయంత్రం రాయపోల్ మండల కేంద్రంలో నిర్వహించే హరీశ్‌రావు రోడ్‌షోకు అధికసంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంటింటా ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న, నాయకులు

## బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

హుస్నాబాద్ టౌన్, ఏప్రిల్ 29: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా సోమవారం ఏడో వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణవాదాన్ని ఢిల్లీలో బలంగా వినిపించాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ అనిత, మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్, కౌన్సిలర్లు నళినిదేవి, రవి, వెంకట్, లక్ష్మీనారాయణ, రవీందర్, మల్లికార్జున్‌గౌడ్, రవీందర్, నవీన్‌కుమార్, భూపతిరెడ్డి ఉన్నారు.

సిద్దిపేట పట్టణంలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

## ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 29: బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపే లక్ష్యంగా గులాబీ శ్రేణులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రచారంలో భాగంగా సోమవారం 42వ వార్డు కౌన్సిలర్ కాటం శోభారాణి నాయకులతో కలిసి సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజా సేవ చేసేందకు వస్తున్న అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని, కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు వెంకటాచారి, బత్తిని రామ్‌కుమార్ గౌడ్, లింగం, రవి, నగేశ్ మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొండపాక మండలం దర్గా గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

కొండపాక(కుకునూరుపల్లి), ఏప్రిల్ 29: కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నాడు. సోమవారం కొండపాక మండలంలోని అంకిరెడ్డిపల్లిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్ అధ్యక్షతన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణ కోసం పార్లమెంట్‌లో గొంతెంతే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని కోరారు. మండలంలోని దర్గా గ్రామంలో రైతు సమన్వయ సమితి మండల మాజీ కోఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌తో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు

బీఆర్ఎస్‌లో చేరిన వారితో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ రాజనర్సు

సిద్దిపేట, ఏప్రిల్ 29: బీఆర్ఎస్ కార్యకర్తలంతా సమష్టిగా పనిచేసి పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ మాజీచైర్మన్ కడవేర్గు రాజనర్సు అన్నారు. సోమవారం సిద్దిపేట పట్టణంలోని కేసీఆర్‌నగర్‌కు చెందిన మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు ఆస్మా, పద్మ, సుల్తానా, పర్వీన్ బీఆర్ఎస్‌లో చేరారు. రాజనర్సు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ నుంచి పెద్దఎత్తున మహిళలు బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లికార్జున్, మాజీ కౌన్సిలర్ నర్సింహులు, నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

సదస్సులో మాట్లాడుతున్న కోదండరామ్

హుస్నాబాద్, ఏప్రిల్ 29: భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం బాధ్యతగా భావించాలని టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. సోమవారం హుస్నాబాద్‌లోని బీఎల్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చివేస్తామని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నాయకులు వ్యాఖ్యానించడం పెను ప్రమాదకరమన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా ముందుకు పోతున్నారని, రాజ్యాంగం మారిస్తే ఈ వర్గాల వారు మళ్లీ పూర్వపు స్థితిలోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. సమావేశంలో జేఏసీ కన్వీనర్ కావ్య లక్ష్మారెడ్డి, కోఆర్డినేటర్లు మేకల వీరన్నయాదవ్, డ్యాగల సారయ్య, కోహెడ కొమురయ్య, చెప్యాల ప్రకాశ్, కేడం లింగమూర్తి, గడిపె మల్లేశ్, బొలిశెట్టి శివయ్య, ఫ్రాన్సిస్, సంపత్, గంపల శ్రీనివాస్, వెన్న రాజు, రాజగోపాల్‌రావు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్‌తో అధిక ఆదాయం

మిరుదొడ్డి, ఏప్రిల్ 29: ఆయిల్‌పామ్ తోటల సాగుతో రైతులకు అధికంగా ఆదాయం వస్తుందని ఆయిల్‌పామ్ డిప్యూటీ మేనేజర్ ప్రవీణ్‌రెడ్డి అన్నారు. సోమవారం మిరుదొడ్డిలో తోట అంజిరెడ్డి ఆయిల్‌పామ్ తోటను పరిశీలించి రైతులతో కలిసి జైన్ ఇరిగేషన్ కంపెనీ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ తోటలపై అవగాహన నిర్వహించారు. ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకొని ఆయిల్‌పామ్ తోటలు సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆయిల్‌పామ్ జిల్లా ఇన్‌చార్జి శంకర్, ఉద్యానవన అధికారి అనిల్‌కుమార్ రైతులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం విఫలం

గజ్వేల్‌లోని ఒకటో వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కౌన్సిలర్లు



గజ్వేల్: దాచారంలో ప్రచారంలో పాల్గొన్న మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, ఏప్రిల్ 29: కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి అన్నారు. సోమవారం పట్టణంలోని కోటమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఒకటో వార్డులో కౌన్సిలర్ బొగ్గుల చందుతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ నాలుగు నెల్లోనే ప్రజలకు దగ్గరవడంలో ప్రభుత్వం విఫలమయిందని, ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నదన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి కండ్లకు కట్టినట్లు కనిపిస్తున్నదన్నారు. కోట్లాది రూపాయల నిధులతో గజ్వేల్‌ను అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారన్నారు. వైస్ చైర్మన్ జకియొద్దీన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మాజీ ఆత్మకమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు బాలమణి, మెట్టయ్య, దుర్గాప్రసాద్, రహీం, కోఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, ఉమార్, వార్డు అధ్యక్షుడు స్వామి, నాయకులు నర్సింగరావు, స్వామిచారి, కుమార్, కరీమొద్దీన్, కరీం పాల్గొన్నారు.

**కాంగ్రెస్ వాగ్ధానాలను విశ్వసించొద్దు**

ములుగు, ఏప్రిల్ 29: కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసపూరిత వాగ్ధానాలను ప్రజలు విశ్వసించొద్దని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని నర్సాపూర్ గ్రామంలో మండల నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగితూ కారుగుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ నేతలు ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జహంగీర్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి అర్జున్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రాజేందర్‌రెడ్డి, బాపురెడ్డి ఉన్నారు.

**రాష్ట్రానికి కేసీఆరే శ్రీరామరక్ష**

గజ్వేల్, ఏప్రిల్ 29: తెలంగాణ రాష్ట్రానికి కేసీఆరే శ్రీరామరక్ష అని, కేసీఆర్ అంటేనే ప్రజలకు నమ్మకం, భరోసా ఉంటుందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని దాచారంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.



ములుగు: కారుగుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న ప్రతాప్‌రెడ్డి

నేతలు పార్టీలు మారినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్‌తోనే ఉన్నారన్నారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ వెంకటేశంగౌడ్, జడ్పీటీసీ మల్లేశం, వైస్ఎంపీపీ కృష్ణగౌడ్, మండల సమన్వయ కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, చిన్నమల్లయ్య, రాంరెడ్డి, రమేశ్‌గౌడ్, నర్సింహులు, అశోక్‌రావు, ప్రతాప్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, శివకుమార్, మోహన్ బాబు, వెంకటేశ్, బాలునర్సులు పాల్గొన్నారు.

**భారీ మెజార్టీతో గెలిపించాలి**

జగదేవ్‌పూర్, ఏప్రిల్ 29: పల్లెల అభివృద్ధి, పేదల సంక్షేమం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని తీగుల్‌నర్సాపూర్, అంతాయగూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈజీఎస్ కూలీలతో ముచ్చటిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని, వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని సూచించారు. ఇంద్రసేనారెడ్డి, రంగారెడ్డి, జగదేవ్‌పూర్ ఎంపీటీసీ కవిత, మండల కోఆప్షన్ సభ్యుడు ఎక్బాల్, దుర్గయ్య, సత్యం, స్వామి, కనకయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

**బోయిన్‌పల్లికి మద్దతుగా ప్రచారం**

బెజ్జంకి, ఏప్రిల్ 29: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా మండలంలోని గాగిల్లాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనుల వద్దకెళ్లి ఎంపీగా వినోద్‌కుమార్ చేసిన అభివృద్ధి పనులు, సేవా కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పాలనతో ప్రజలకు పడుతున్న అవస్థలను వివరించారు. ఎంపీ ఎన్నికల్లో ప్రతిఒక్కరూ కారుగుర్తుకు ఓటువేయాలని కోరారు. ప్రచారం చేసిన వారిలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, లక్ష్మణ్, వెంకటేశ్ తదితరులున్నారు.



జగదేవ్‌పూర్: అంతాయగూడెంలో ఈజీఎస్ కూలీలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

బెజ్జంకి: గాగిల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## కాంగ్రెసోళ్లు అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

బెజ్జంకి, ఏప్రిల్ 29: కాంగ్రెసోళ్లు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని యువజన విభాగం మండలాధ్యక్షుడు బిగుళ్ల మోహన్ కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యేను కాంగ్రెస్ నాయకులు స్థాయికి మించి మాట్లాడటం సరికాదని, నిరాధారణమైన ఆరోపణలు చేస్తే సహించబోమన్నారు. బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం తప్ప కాంగ్రెస్ నాయకులకు మండల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదన్నారు. ఎంపీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పుతరన్నారు. సమావేశంలో నాయకులు తిరుపతి, బాబు, దుర్గ సుదర్శన్, శివకృష్ణా, మామిడ్ల తిరుపతి పాల్గొన్నారు.

## మిరుదొడ్డి ఎంపీపీపై అవిశ్వాసం

సిద్దిపేటలో ఆర్డీవోకు అవిశ్వాస తీర్మానం అందజేస్తున్న ఎంపీటీసీలు

మిరుదొడ్డి, ఏప్రిల్ 29 : బీఆర్ఎస్ బీఫామ్‌పై గెలిచిన గజ్జల సాయిలు ఈనెల 27న కాంగ్రెస్‌లో చేరాడు. దీంతో ఎంపీపీ గజ్జల సాయిలును పదవి నుంచి తొలిగించాలంటూ సోమవారం సిద్దిపేట ఆర్డీవోకు ఏడుగురు ఎంపీటీసీలు కలిసి అవిశ్వాస తీర్మానం పత్రాన్ని అందజేశారు. అనంతరం మిరుదొడ్డి ఎంపీడీవో గణేశ్‌రెడ్డికి ప్రభుత్వ నిధులను ఎంపీటీసీలకు సమాచారం ఇవ్వకుండా ఎంపీపీకి ఇవ్వవద్దను కోరుతూ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు నర్సింహులు, లక్ష్మి, రాజులు, శ్రీనివాస్, కాప్రాల భాగ్యలక్ష్మి, రాజవ్వ, లలిత ఉన్నారు.

## శారీరక, మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

సిద్దిపేట, ఏప్రిల్ 29: శారీరక, మానసికోల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని సాఫ్ట్‌బాల్ జిల్లా అధ్యక్షుడు నేతి కైలాసం అన్నారు. సోమవారం జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెయింట్ పాల్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ శిబిరం మే 25 వరకు కొనసాగుతుందన్నారు. క్రీడాకారులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పెటా టీఎస్ అధ్యక్షుడు తోట సతీశ్, అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ వెంకటేశ్, పాఠశాల హెచ్‌ఎం గోపు ఇన్నారెడ్డి, ఉపాధ్యాయులు బాబు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటేలో విద్యార్థుల ప్రతిభ

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులు

చేర్యాల, ఏప్రిల్ 29: జపాన్ కరాటే షోటో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 27, 28 తేదీల్లో కేరళలోని కొల్లం టౌన్ చిల్డ్రన్ పార్క్ ఆశ్రమంలో జాతీయ స్థాయి కరాటే పోటీలు జరిగాయి. పోటీల్లో వివిధ రాష్ట్రాల నుంచి 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో కటా కుమితే కిహన్స్ అడ్వాన్స్ టెక్నిక్, అడ్వాన్స్ హైయర్ కటాస్ విభిన్న అంశాలపై పోటీలు, సెమినార్ జరిగింది. తెలంగాణ నుంచి చేర్యాలకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు సెన్సాయి ఎంఎస్ పాషా ఆధ్వర్యంలో 8 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపారు. సెన్సాయి మినిస్ట్రీ ఆఫ్ జపాన్ ఇన్స్ట్రక్టర్ సెన్సాయి ఇనాడా చేతుల మీదుగా సీనియర్స్ విభాగంలో నాగరాజు, చొప్పరి ఎల్లదాసు, విజ్జగిరి ప్రభాకర్, చింతల మల్లేశం, పొన్నబోయిన నవీన్, చిల్డ్రన్స్ స్థాయిలో లోకేశ్, రిషీత్ నేష నల్ లెవల్ సెమినార్‌లో ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానిస్తున్న ఎంపీపీ

తొగుట ఏప్రిల్ 29: వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీపీ లతానరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం నిర్వహించిన మండల పరిషత్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న సూపరింటెండెంట్ శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఎండీ కలీముద్దీన్, వేల్పుల స్వామి, సూతారి లతారమేశ్, మాష్టి సుమలతాకనకయ్య, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకను గెలిపించాలి



గంగాపూర్‌లో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మర్కూక్, ఏప్రిల్ 29: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే తెలంగాణలో నీళ్ల గోస ఏర్పడిందని, పంటలు ఎండి రైతులు నానా అవస్థలు పడుతున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఎంపీపీ పాండుగౌడ్, జడ్పీటీసీ మంగమ్మరాంచంద్రం, వైస్ఎంపీపీ బాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గంగాపూర్-యూసుఫ్‌ఖాన్‌పల్లి, భవానందపూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని ఇంటింటా కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. పార్లమెంటులో మన హక్కుల కోసం ప్రశ్నించే గొంతుకను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మేకల కనకయ్య, నరేశ్, కృష్ణయాదవ్, రాందాస్ గౌడ్, అశోక్, ప్రసాద్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

భల్లూనాయక్ తండాలో ఉపాధి కూలీల వద్దకెళ్లి ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ మానస

హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 29: మేలో జరగనున్న ఎంపీ ఎన్నికల్లో ప్రజలు కారుగుర్తుకు ఓటువేసి కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస అన్నారు. సోమవారం ఆమె మండలంలోని భల్లూనాయక్ తండాలో ఉపాధి హామీ కూలీల వద్దకెళ్లి ప్రచారం నిర్వహించారు. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులు సాధించాలంటే ప్రతిఒక్కరూ కారుగుర్తుకు ఓటు వేసి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మదన్‌మోహన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి అలుమల్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి: ఏసీపీ

జగదేవ్‌పూర్ ఏప్రిల్ 29: చెక్‌పోస్టు వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని చెక్‌పోస్టును తనిఖీ చేసిన ఆయన అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. లోక్‌సభ ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేయాలన్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, రాత్రి సమయాల్లో టార్చ్‌లైట్లను ఉపయోగించాలన్నారు. వాహనాల్లో అక్రమ మద్యం, డబ్బు తరలించకుండా జాగ్రత్త వహించాలన్నారు. 24గంటలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

## వెదజల్లే పద్ధతితో లాభాలు

క్షేత్ర ప్రదర్శన నిర్వహిస్తున్న అధికారులు

మర్కూక్, ఏప్రిల్ 29: వెదజల్లే పద్ధతితో రైతులు అధిక లాభాలు పొందవచ్చని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంచాలకుడు ఉమారెడ్డి అన్నారు. సోమవారం మర్కూక్‌లోని ఎర్రవల్లిలో వెదజల్లే పద్ధతితో వరి సాగు చేసిన పొలంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకూ పెట్టుబడులు పెరిగి చిన్న, సన్నకారు రైతులు నష్టపోతున్నారన్నారు. వీటిని అధిగమించేందుకు రైతులు భిన్నంగా ఆలోచించి వెదజల్లే పద్ధతి వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. కూలీల కొరతను అధిగమించడంతో పాటు పెట్టుబడి ఖర్చు తగ్గించుకుంటున్నారని చెప్పారు. ఈ పద్ధతిపై వ్యవసాయ అధికారులు గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ మండలంలో వెదజల్లే పద్ధతితో 605 ఎకరాల్లో రైతులు సాగుచేస్తున్నారని, ఈ పద్ధతితో రైతులు అధిక లాభాలు పొందవచ్చన్నారు. ఏవో నాగేందర్‌రెడ్డి, రజనీకాంత్, విష్ణువర్ధన్, భానుశ్రీ పాల్గొన్నారు.

## నేడు మండలంలో హరీశ్‌రావు పర్యటన

జగదేవ్‌పూర్ ఏప్రిల్ 29: మండలకేంద్రమైన జగదేవ్‌పూర్‌లో బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా మంగళవారం ప్రచారం నిర్వహించేందుకు మాజీమంత్రి హరీశ్‌రావు, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి రానున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మంగళవారం సాయంత్రం ఎల్లమ్మ ఆలయం వద్ద రోడ్డు షో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని సూచించారు.

## పరశురాములు మృతికి ఎమ్మెల్యే సంతాపం

పరశురాములు (ఫైల్)

సిద్దిపేట, ఏప్రిల్ 29: చిన్నకోడూరు మండలం రామంచ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పరశురాములు సోమవారం గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. పరశురాములు మరణం బాధాకరమని, బీఆర్ఎస్‌కు తీరనిలోటన్నారు. పరశురాములు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు.

## నగదు సీజ్

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), ఏప్రిల్ 29 : ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న నగదును సీజ్ చేసిన ఘటన అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. స్టాటిక్ సర్వేలెన్సు టీమ్ అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి కథనం ప్రకారం... సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారం అక్బర్‌పేట-భూంపల్లి చెక్‌పోస్టు వద్ద భూంపల్లి ఎస్ఐ రవికాంత రావు, స్టాటిక్ సర్వేలెన్సు టీమ్ కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. ఆర్టీసీ బస్సును తనిఖీ చేయడంతో కామారెడ్డికి చెందిన మాధవరెడ్డి వద్ద ఎలాంటి ఆధారాలకు లేకుండా రూ.1,02,000 నగదును పట్టుకొని సీజ్ చేశామన్నారు.

## వేలంపాటతో రూ.8.43లక్షల ఆదాయం

హుస్నాబాద్, ఏప్రిల్ 29: హుస్నాబాద్‌లోని రేణుకాఎల్లమ్మ ఆలయ దుకాణాల వేలం ద్వారా రూ.8.43లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో కిషన్‌రావు తెలిపారు. సోమవారం ఆలయంలో దుకాణాల వేలంతో పాటు జాతరలో అవసరమైన పనుల నిర్వహణకు వేలంపాట నిర్వహించినట్లు చెప్పారు. ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణ, ధర్మకర్తలు చంద్రమౌళి, జగదీశ్వర్, వీరయ్య, గౌడ కులస్తులు శ్రీనివాస్‌గౌడ్, మల్లయ్య, మల్లాగౌడ్, గోపి, నరేశ్, దేవాదాయ శాఖ పరిశీలకుడు విశ్వనాథశర్మ, అర్చకులు పరమేశ్వరశర్మ, సిబ్బంది కుమారస్వామి, హన్మంతు, రాజు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఫొటో పెట్టాలి

చేర్యాల,